# చిన్నారి గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా పడిపూజ



**కాకినాడ రూరల్, నవంబర్ 10 ( ప్రభాతవార్త ) :**

కాకినాడ కొండయ్య పాలెం రైల్వే స్టేషన్ సమీపంలో రాజారపు వెంకట రమణయ్య (చిన్నారి) గురుస్వామి ఆశీస్సులతో అంకం శ్రీమన్నారాయణ స్వగృహంలో అయ్యప్ప స్వామి పడిపూజ అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గణపతి పూజ, అయ్యప్ప స్వామి అష్టోత్తర నామాల తో ప్రత్యేక పూజలు చేశారు. 18 పడిమెట్లు అలంకరణ ఏర్పాటు చేసి వివిధ రకాల పూజ ,అభిషేక ద్రవ్యాలతో అయ్యప్ప స్వామి కు అభిషేకం చేశారు. స్వాములందరూ అత్యంత భక్తి శ్రద్ధలతో అయ్యప్ప స్వామి శరణు ఘోష ను ఆలపించారు. ఆ ప్రాంతమంతా అయ్యప్ప స్వామి నామస్మరణతో మారుమోగింది. శ్రీమన్నారాయణ రాజేశ్వరి దంపతులు స్వాములందరికీ తీర్థ ప్రసాదాలను అందజేశారు. పూజా కార్యక్రమంలో వినుకొండ నాని,ఆర్‌వివి స్వామి, మోహన్, శ్రీనివాస్ రెడ్డి, బిరుదా కుమార్ ,వెంకటేష్, మాధవరపు బలరాం, వీరబాబు,చిన్ని, ప్రభాకర్ ,సూర్య ప్రసాద్, శివ, శ్రీధర్ ,శ్రీను, లక్ష్మణ్, సత్యనారాయణ,నాగు, సూరిబాబు అధిక సంఖ్యలో అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.




తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 11 - నవంబర్ - 2024




# బాధితురాలికి పలివెల ఆర్థిక సాయం



**సీతానగరం నవంబర్ 10 ( ప్రభాత వార్త ) :**

మండలంలో సింగవరం గ్రామానికి చెందిన చిత్రోతు సీతారత్నం ఇల్లు అగ్నిప్రమాదానికి గురయ్యింది. సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు జిల్లా కార్యదర్శి పలివెల వీరబాబు బాధితురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. బాధితురాలిని ఓదార్చి ఆమె కుటుంబానికి రూ 15వేల నగదు 50కేజీల బియ్యం, దుప్పట్లు, వస్త్రాలు, నిత్యావసర సరుకులు అందించారు. తాను తమ పార్టీ తరపున బాధితురాలికి అండగా ఉంటామని ధైర్యంగా ఉండాలని వీరబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సిపిఐ ఎంఎల్ పార్టీ మహిళా నాయకురాలు పలివెల జ్యోతి,జిల్లా కమిటీ మెంబర్ నందమూరి చిట్టి స్వామి, మండల అధ్యక్షుడు సిద్ధే నాగరాజు, మండల కమిటీ మెంబర్ కడిదల రాధ, వేటూరి పార్వతి, గ్రామ సర్పంచ్ సంగన చిన పోసియ్య, పిండ్రా ఆదియ్య, తమ్మిశెట్టి ప్రసన్న కుమార్, పలువురు సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# భగవాన్ శ్రీ సత్య సాయిబాబా జన్మ దినోత్సవ వేడుకలు

**అంబాజీపేట, నవంబర్ 10, ( ప్రభాతవార్త ) :**

భగవాన్ శ్రీ సత్య సాయిబాబా వారి 99 వ జన్మ దినోత్సవ వేడుకలను అంబాజీపేటలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రపంచ వ్యాప్త అఖండ భజన కార్యక్రమంలో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలోని నిట్టాల రామం స్వగృహం వద్ద భజన గురువు వాసంశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొర్లపాటివారి పాలెంనకు చెందిన శ్రీ శ్రీనివాస భజన బృందం వారిచే భగవన్నామ సంకీర్తన జరిపించారు. గత రెండు రోజులుగా జరుగుతున్న కార్యక్రమంలో ఉదయం నుండి ఓంకారము, సుప్రభాతము, నగర సంకీర్తన, ప్రశాంతి పతాకావిష్కరణ, దీపారాధన, కలశస్థాపన, అభిషేకము, సహస్రనామార్చన, అఖండ నామ సంకీర్తన, ఆదివారం సాయంత్రం పునః పూజ, మంగళహారతి అందించి, భక్తులకు తీర్థ ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యం లో పిల్లల పోటీల విజేతలు



**రాజమహేంద్రవరం , నవంబర్ 10 ( ప్రభాతవార్త ) :**

పిల్లలు శారీరక శ్రమ ఉండే ఆటలు ఆడడం ద్వారానే ఆరోగ్యం గా ఉంటారని, లయన్స్ క్లబ్ పూర్వపు గవర్నర్ లయన్ గ్రంథి వెంకటేశ్వర రావు హితబోధ చేసారు. ఈ రోజు లయన్స్ క్లబ్ రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో జరుగుతున్న బాలల వారోత్సవాలను పురస్కరించుని జరిగిన వివిధ పోటీలను ప్రారంభిస్తూ, ముఖ్యఅతిథి గా మాట్లాడారు. దానవాయి పేట పార్క్ లోని బేబీ స్విమ్మింగ్ పూల్ లో స్విమ్మింగ్ పోటీలు, లాలచెరువులోని విజయ్ అకాడమీ లో బ్యాడ్మింటన్ పోటీలు మరియు వెజిటబుల్ మార్కెట్ రోడ్డు లోని రాజమండ్రి టేబుల్ టెన్నిస్ అకాడమీ లో టేబుల్ టెన్నిస్ పోటీలు జరిగాయి. ఈ పోటీలకు క్లబ్ అధ్యక్షులు లయన్ మద్దుల వి ఎస్ శ్రీరామ గుప్త నేతృత్వం వహించగా ,క్లబ్ అడ్మిన్ లయన్ గ్రంథి లక్ష్మీ వసంత కుమారి చక్కని ఏర్పాట్లు చేశారు. కోచ్ విజయ్ న్యాయనిర్ణేత గా జరిగిన బ్యాడ్మింటన్ పోటీలలో విజేతలుగా బాయ్స్ విభాగంలో ఆర్.సుశాంత్ విన్నర్ కాగా కె.హస్వంత్ రన్నర్ గా నిలిచాడు. గర్ల్స్ విభాగంలో యశస్వీ విన్నర్ గా ప్రణవి రన్నర్ గా గెలిచారు. డబుల్స్ విభాగంలో యశస్వి,విక్కి టీమ్ బాయ్స్ లోను, ప్రణవి,యశస్వి టీమ్ గర్ల్స్ లోనూ విజేతలయ్యారు. స్విమ్మింగ్ కోచ్ రోషన్ జడ్జి గా నిర్వహించిన స్విమ్మింగ్ పోటీలలో ఎం.సాత్విక, జె.భార్గవరాకేష్,బి.జయాన్ మరియూ ఎన్.సతీష్ లు వివిధ విభాగాలలో విన్నర్స్ గా నిలిచారు. జస్విక కిరణ్,నాగ నషిత,అనీ హర్రీ మరియు ఉజ్వల్ ఆశిష్ లు రన్నర్స్ గా వచ్చారు. టేబుల్ టెన్నిస్ విభాగం లో విజేతలను అకాడమీ కోచ్ సుబ్బారావు నిర్ణయించారు. బాయ్స్ విభాగం జూనియర్స్ లో కె.గౌతమ్,సీనియర్స్ లో సాయి కిషోర్ విన్నర్స్ గా నిలిచారు. గర్ల్స్ విభాగం జూనియర్స్ లో ఎం.అధ్య, సీనియర్స్ లో జి.తన్యశ్రీ విన్నర్స్ గా గెలిచారు. బాలు,హేమశ్రీ,,శివానీ మరియు కల్ప్ జైన్ లు టేబుల్ టెన్నిస్ రన్నర్స్ గా నిలిచారు. ఈ పోటీల కార్యక్రమం లో కార్యదర్శి వెన్నా కుమార స్వామి, ట్రెజరర్ రాఘవరావు, జిల్లా కమిటీ సభ్యులు బుచ్చిరాజు,మాధవరావు మరియు సురేష్,సాయిరాం,గౌరీ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ తిరగబడి నలుగురికి తీవ్రగాయాలు



**గోపాలపురం నవంబర్ 10, ( ప్రభాతవార్త ) :**

ట్రాక్టర్ తిరగబడి నలుగురు వ్యక్తులు తీవ్రగాయాల పాలైన ఘటన గోపాలపురం మండలంలో ఆదివారం జరిగింది. స్థానిక ఎస్ఐ సతీష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. నల్లజర్ల మండలం, అనంతపల్లి గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు గోపాలపురం మండలంలోని వెళ్ళచింతలగూడెం గ్రామానికి చిన్నపెంకుల కోసం ట్రాక్టరుపై వస్తున్నారు. పొగాకు బోర్డు వద్దకు వచ్చేసరికి చిట్ల వాసు అనే వ్యక్తి ట్రాక్టరును అతివేగంగా నడపడంతో పక్కనే ఉన్న పొదల్లోకి ట్రాక్టర్ తిరగబడింది. దింతో ట్రాక్టర్ లోని నలుగురు వ్యక్తులకు తీవ్రగాయలు అవగా.. స్థానిక ప్రభుత్వాసుపత్రికి వారిని తరలించి ప్రథమ చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం రాజమండ్రికి తరలించామన్నారు. ఈ ప్రమాదానికి కారణమైన ట్రాక్టర్ డ్రైవర్ చిట్ల వాసుపై కౌజులూరి ఏడుకొండలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పించాలి

## చలో విజయవాడ 5 జనవరి 2025న హైందవ శంఖారావం భారీ బహిరంగ సభ

**కోనసీమ బ్యూరో, నవంబర్ 10 ( ప్రభాతవార్త ) :**

హిందూ బంధులారా లక్షలాదిగా తరలిరండి ఎన్ హరికుమార్ రెడ్డి ఆంధ్ర ప్రదేశ్ మానవీయ సంఘచాలక్ కొత్తపేట శిల్పి వడియార్ స్వగృహం వద్ద కరపత్రాలు విడుదల. దేశ స్వతంత్రాన్ని పొంది 77 సంవత్సరాల పూర్తయిన హిందువులకు మాత్రం తమ దేవాలయాల తాము నిర్వహించుకుని స్వతంత్రత నేటికి రాలేదు. హిందూ దేవాలయాలను ప్రభుత్వ నియంత్రణ నుండి విముక్తి చేసి స్వయం ప్రతిపత్తి కలిగిన ఒక ఉత్తమ ధార్మిక వ్యవస్థ అప్పగిస్తూ వెంటనే చట్ట సవరణ చేయాలని విశ్వహిందూ పరిషత్ ఒక జాతీయ ఉద్యమానికి శ్రీకారం చుట్టింది. ప్రభుత్వాల ద్వారా హిందూ దేవాలయాల నిర్వహణ చేయడం అనేది రాజ్యాంగంలోని 12, 25, 26 ఆర్టికల్ ప్రకారం రాజ్యాంగ ఉల్లంగనే కాకుండా హిందూ విశ్వాసాలపై తీవ్రమైన దాడిఅవుతుంది. దేవాలయ నిర్వహణలోను ఆస్తులు విషయంలో ప్రభుత్వాలు దూరంగా ఉండాలని గౌరవ న్యాయస్థానాలు స్పష్టమైన తీర్పులు ఇచ్చాయి. దేవాలయాల నిర్వహణ హైందవ సమాజానికి అప్పజెప్పాలని హిందూ పరిషత్ డిమాండ్ చేసింది. పవిత్రమైన తిరుపతి లడ్డు విషయంలో వెలుగులోకి వచ్చిన సమాచారంతో దేశవ్యాప్తంగా హిందువులు మనోభావాలు దెబ్బతిన్నాయని తిరుపతి, శ్రీశైలం మతమార్పిడులకు పాటు



పడుతున్నారని దేవాలయాలకు వచ్చే ఆదాయాన్ని వేరేఅవసరాలకు వినియోగిస్తున్నారని భక్తులు దేవుడి కోసం ఇచ్చిన ప్రతి కానుక ప్రతి రూపాయి దేవుడు కోసమే ధర్మ ప్రచారానికి మాత్రమే ఉపయోగించాలని తెలిపారు. దేశవ్యాప్తంగా అన్ని ఆలయాలను నిర్వహణ హిందూ సమాజానికి అప్పగించాలి అవసరం అయితే దీని కోసం జాతీయస్థాయిలో చట్టం తేవాలని విజయవాడ లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం ,పాలూరి జయప్రకాష్ నారాయణ,మద్దింశెట్టి శ్రీనివాసరావు, కోటిపల్లి సుబ్రహ్మణ్య, తోరం బాస్కరరావు,ఆదిత్య,శివసుబ్రమణ్యం నాయకులు పాల్గొన్నారు.

# సింగింగ్ షో సరిగమప సీజన్ 16

**రాజమహేంద్రవరం నవంబర్ 10, ( ప్రభాతవార్త ) :**

విజయవంతంగా కొనసాగుతున్న జీ తెలుగు సింగింగ్ షో సరిగమప సీజన్ 16 – ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ ప్రత్యేక ఎపిసోడ్స్తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైందని ప్రారంభం నుంచీ తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న మ్యూజికల్ రియాలిటీ షో సరిగమప సీజన్ 16 నవంబర్ 10 నుండి ప్రతి ఆదివారం రాత్రి 8గంటల30నిముషాలు నుంచి 10 గంటల వరకు ప్రసారం కానుందని తెలిపారు. యాంకర్ శ్రీముఖి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న ఈ సీజన్కి సంగీత దిగ్గజాలు కోటి, ఎస్పీ శైలజ, కాసర్ల శ్యామ్తో ఈ సీజన్ ఉత్తేజకరమైన ప్రదర్శనలు, మనసును హత్తుకునే పాటలతో సంగీత ప్రియులకు మరింత వినోదం పంచబోతోందన్నారు. ఔత్సాహిక గాయకులు తదుపరి సింగింగ్ సెన్సేషన్ టైటిల్ కోసం పోటీ పడుతుండటంతో థ్రిల్లింగ్ కాంపిటీషన్లు, మరచిపోలేని క్షణాలను అందిస్తూ ప్రతి వీకెండ్ను మరింత స్పెషల్ చేస్తోందని ఆదివారం అంతులేని వినోదం అందించే ఉద్దేశంతో జీ తెలుగు సరిగమప సీజన్ 16 ప్రసార సమయాన్ని మరింత పెంచిందన్నారు .

# పర్యాటక కేంద్రంగా 'కోనసీమ'

## గంగలకుర్రులో రిసార్ట్స్ ను ప్రారంభించిన ఎంపీ హరీష్ మాధూర్



**అంబాజీపేట, నవంబర్ 10, ( ప్రభాతవార్త ) :**

పర్యాటక కేంద్రంగా కోనసీమ ప్రాంతం ఎంతో అనువైనదని, పర్యాటకులు విడిది చేసేందుకు రిసార్ట్స్ ఎంతో ఉపయోగపడతాయని అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ మాధూర్ అన్నారు. హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ రంగంలో రాణిస్తున్న గంగలకుర్రు గ్రామానికి చెందిన అరిగెల రాంబాబు గంగల కుర్రులో నూతనంగా నిర్మించిన అరిగెల రిసార్ట్స్ (విడిది కేంద్రం) ను హరీష్ మాధూర్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చటి వరిచేలు, ఏపుగా పెరిగిన కొబ్బరి చెట్లు, ఒంపులు తిరిగిన పిల్ల కాలువలు, ప్రధాన పంట కాలువలు నడుమ కోనసీమ ప్రాంతం పర్యాటకులను ఆకర్షించే రీతిలో ఎంతో ఆహ్లాదంగా ఉంటుందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాగా ఏర్పడిన కోనసీమ ప్రాంతం అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో రైలు మార్గం ద్వారా ప్రయాణించేందుకు రైలు మార్గం పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. అలాగే మారుమూల గ్రామాల్లో సైతం అధునాతన బస్సు ప్రయాణం సాగుతుందన్నారు. టిడిపి, బిజెపి సీనియర్ నాయకులు గంధం పళ్ళంరాజు, నల్లా పవన్ లు మాట్లాడుతూ పర్యాటకులను ఆకర్షించే రీతిలో గ్రామాల్లో రిసార్ట్స్ లను ఏర్పాటు చేయడం శుభపరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు యాళ్ళ దొరబాబు, మోకా వెంకట సుబ్బారావు,అరిగెల బలరామమూర్తి, గణపతి వీర రాఘవులు,బొంతు పెదబాబు,రవణం రాము, మేడిది శ్రీనివాసరావు,మంద రాజేష్, పెదపూడి శ్రీనివాసరావు,వంగ చిన్న, కోలా రాజు,సుంకర గణపతి రావు,యర్రంశెట్టి వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# సాంబశివరావు, శాంతి స్వరూప్‌లకు డాక్టరేట్లు, ఎక్సలెన్స్ రికార్డ్స్‌లో స్థానం

**అమలాపురం,నవంబరు 10, ( ప్రభాతవార్త ) :**

హైదరాబాద్ తెలంగాణ సారస్వత పరిషత్ లో జరిగిన ఇంటర్నేషనల్ పీస్ కాన్ఫరెన్స్ లో అమలాపురం కు చెందిన ఎస్ఎస్ఆర్ఎల్‌టి ఎల్ ట్రైనింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సిఇఓ చిక్కం సాంబశివ రావు, సిఎఫ్ వో చిక్కం శాంతిస్వరూప్‌లకు డాక్టరేట్,గ్లోబల్ బుక్ ఆఫ్ ఎక్సెన్స్ రికార్డులు దక్కాయి. ముఖ్య అతిథులుగా శ్రీలంక యూత్ పార్లమెంట్ డిప్యూటీ మినిస్టర్ అహ్మద్ సాదిక్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ మినిస్ట్రీ ముఫ్తీ ముయీన్, భారత టెలి కమ్యూనికేషన్స్ మినిస్ట్రీ మెంబర్, డాక్టర్ సాంకేత్ కర్పూడే అతిథులుగా పాల్గొన్నారు. రెండు విభాగాలుగా జరిగిన ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా విభిన్న రంగాలలో ప్రతిష్టాత్మకంగా సేవలు అందిస్తున్న వారిని గుర్తించి వారికి గ్లోబల్ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్, ఆసియన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ సహకారంతో డాక్టరేట్ల ను ముఖ్యఅతిథులు చేతుల మీదుగా అందించారు. అలాగే ఇదే కార్యక్రమంలో గ్లోబల్ బుక్ ఆఫ్ ఎక్సలెన్స్ రికార్డ్స్ సంస్థ జిహెచ్ఆర్టి సంయుక్త ఆధ్వర్యంలో గ్లోబల్ బుక్ ఆఫ్ ఎక్సలెన్స్ రికార్డులను అందించారు. ఎకడమిక్, కాంపిటీటివ్,పర్సనల్, ప్రొఫెషనల్ రంగాలలో టీచింగ్ అండ్ ట్రైనింగ్‌లలో వైవిధ్యమైన పద్ధతులపై చేసిన



పరిశోధనలకు ఆరంగాలలో పుస్తకములను రచించడం ,ఉపన్యాసాలు ఇవ్వడం ,సబ్జెక్టులను టీచ్ చేయడం, ట్రైనింగ్ ఇవ్వడం అలాగే ట్రైనర్లకు,టీచర్లకు ట్రైనింగ్ ఇవ్వడం లాంటి తదితర సేవలకుగాను సాంబశివ రావుకు డాక్టరేట్ను, గ్లోబల్ బుక్ ఆఫ్ ఎక్సలెన్స్ రికార్డ్ ను ముఖ్య అతిథులు ప్రధానం చేశారు. పాఠశాల,ఉపాధ్యాయ,పోటీ పరీక్షల కు సంబంధించిన తెలుగు, మ్యాథమెటిక్స్, రీజనింగ్, అర్థమెటిక్,సైకాలజీ సబ్జెక్ట లలో ప్రాథమిక అంశాలపై చేసిన పరిశోధనకు,వాటిని కోర్సులు, పుస్తకములు, క్లాసుల రూపంలో అందించిన సేవలను గుర్తించి శాంతిస్వరూప్ కు డాక్టరేట్ను, గ్లోబల్ బుక్ ఆఫ్ ఎక్సలెన్స్ రికార్డ్‌ను ముఖ్యఅతిథులు అందించారు.

# కామనను పరామర్శించిన మాజీ కేంద్రమంత్రి పల్లంరాజు



**మండపేట నవంబర్ 10, ( ప్రభాతవార్త ) :**

మండపేట మండలం ఏడిద గ్రామానికి చెందిన ఏఐసీసీ సభ్యులు కామన ప్రభాకరరావు ను మాజీ కేంద్రమంత్రి ఎం ఎం పల్లంరాజు ఆదివారం పరామర్శించారు. ప్రభాకర్ రావు ఇటీవల గుండెకు సంబంధించిన శాస్త్ర చికిత్సను హైదరాబాదులో చేయించుకుని తిరిగివచ్చారు. ఇంటిలో కోలుకుంటున్న ఆయనను పల్లంరాజు పరామర్శించి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని బయటకు రావాలని ఆయన ఆకాంక్షించారు. ఆయన వెంట పిసిసి జనరల్ సెక్రెటరీ మల్లెపూడి రాంబాబు తదితరులు ఉన్నారు.

**కామన కు గిడుగు పరామర్శ...**

సిడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితులు, మాజీ పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు కామన ను ఏడిద లో ఆయన ఇంటి



వద్ద పరామర్శించారు. ఆయన వెంట పీసీసీ ఉపాధ్యక్షులు కొత్తూరి శ్రీనివాస్, సీనియర్ నాయకులు శివకోటి శేష సుబ్రహ్మణ్యం తదితరులు వున్నారు.

# పేకాట శిబిరం పై దాడి

**సీతానగరం నవంబర్ 10 ( ప్రభాతవార్త )**

మండలంలో రఘుదేవపురం పంచా యతీ పరిధిలో చెరువుగట్టు వద్ద ఇంటిలో పేకాట ఆడుతున్న 8 మంది వ్యక్తుల ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై డి రాం కుమార్ సిబ్బంది దాడి జరపగా వారి నుంచీ రూ 16వేల340 రూపాయలు, 52 పేకముక్కలు స్వాధీనం చేసుకున్నామని సోమవారం కోర్టులో హాజరు పరుస్తామని అన్నారు. మండలంలో బొబ్బిల్లంక గ్రామ శివారు నుంచి మోటార్ సైకిల్ పై నాటు సారా తరలిస్తుం డగా దేవరకొండ శ్రీనివాస్, యారసాని వెంకన్నలను అదుపులోకి తీసుకుని వారి నుంచీ 30 లీటర్ల సారా ,మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు.

# కార్తీక వనభోజనాలు ఎంతో ఆహ్లాదం : చైర్మన్ తిరుమలరావు






**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 10 ( ప్రభాతవార్త ) :** తిరుమల విద్యాసంస్థల కుటుంబ సభ్యులు ఒక చోట చేరి కార్తీక వనభోజనాలు చేయటం ఎంతో ఆనందదాయకమని చైర్మన్ నున్న తిరుమల రావు అన్నారు. ఆదివారం కాతేరులో తిరుమల విద్యాసంస్థల ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పిల్లలు, పెద్దలతో కార్తీక వన సమారాధన జరుపుకోవడం ఎంతో ఆహ్లాదాన్ని ఇస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ కార్తీక మాసం అంతా ఆనందంగా గడపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్తిక వన సమారాధనలో విద్యా సంస్థల విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఆటపాటలతోఉత్సాహం, ఉల్లాసంగా గడిపారు. ఆటపాటల్లో గెలుపొందిన వారికి చైర్మన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల విద్యాసంస్థలు అకాడమిక్ డైరెక్టర్ జి సతీష్ బాబు, ప్రిన్సిపాల్ వి శ్రీహరి, సిబ్బంది పాల్గొన్నారు.





# కుడా చైర్మన్ తుమ్మలకు ఘన స్వాగతం

## - పెద్దాపురం నుండి సామర్లకోట వరకు కార్యకర్తల ర్యాలీ

**పెద్దాపురం, నవంబర్ 10 ( ప్రభాత వార్త ) :** కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ(కుడా) చైర్మన్ గా నియమితులైన జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి(బాబు)కు ఆదివారం పెద్దాపురంలో ఘన స్వాగతం లభించింది. మంగళగిరి పార్టీ కార్యాలయం నుండి పట్టణనికి విచ్చేసిన ఆయనకు నియోజకవర్గ జనసేన కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పెద్దాపురం పట్టణం కొత్తపేట గుర్రల సెంటర్ వద్ద తుమ్మల బాబుకి పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికి,గజ మాలలతో ఆయన ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తుమ్మల రామస్వామి మాట్లాడుతూ రెండో విడతలో నామినేటెడ్ పదవుల్లో జనసేన పార్టీలో కష్టపడ్డ నాయకులకు, కూటమిని నమ్ముకున్న వారికి ముఖ్యమంత్రి





చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో నామినేటెడ్ పదవులు లభించాయి అన్నారు. దీనిలో భాగంగా తనకు కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ దాటి చైర్మన్ గా నియమించడం జరిగిందన్నారు. నాపై నమ్మకం ఉంచి అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించి జనసేన పార్టీకి,కూటమి ప్రభుత్వానికి ఖ్యాతి వచ్చేలా పని చేస్తానన్నారు.కూడా చైర్మన్ గా పేరు ఖరారు చేసిన పార్టీ పెద్దలకు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పెద్దాపురం పట్టణం గుర్రాల సెంటర్ నుండి భారీ ర్యాలీగా సామర్లకోట కుమార రామ భీమేశ్వర స్వామి ఆలయానికి వెళ్లి భీమేశ్వర స్వామి దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ర్యాలీ మార్గమధ్యలో ప్రజలకు అభివాదం చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం పట్టణ, సామర్లకోట పట్టణ కూటమి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నానాజీ ఆధ్వర్యంలో

# ఘనంగా కార్తీక వన సమారాధన

## : ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి సుభాష్



**కాకినాడ రూరల్ నవంబర్ 10 ( ప్రభాతవార్త ) :** కాకినాడ రూరల్ మండలం కిరణ్ కంటి ఆసుపత్రి సమీపంలో కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ ఆధ్వర్యంలో నాలుగవ ఆత్మీయ కార్తీక వన సమారాధన మహెూత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తల మధ్య ఐకమత్యం , మానసిక ఉల్లాసం నింపేందుకు వన సమారాధనలు తోడ్పడతాయని అన్నారు. నాయకుల్లో సమైక్యత ఉంటే పార్టీ మరింత బలోపేతం కాగలదని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపి పురందేశ్వరి లు రాష్ట్ర పురోభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. వైసిపి నాయకులు చేస్తున్న నిరాధార ఆరోపణలు సమర్థవంతంగా తిప్పి కొడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ వన సమారాధన ఏర్పాటుచేసిన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ను మంత్రి సుభాష్ ప్రత్యేకంగా అభినందించారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ నిత్యం పని ఒత్తిడితో సతమత మయ్యే నాయకులు, కార్యకర్తలను ఏకం చేసి, వారి మధ్య సమన్వయం నింపేందుకు ప్రతి ఏటా ఈ వన సమారాధన ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఐక్యత ఎప్పుడు ఇలానే కొనసాగాలని ఎమ్మెల్యే నానాజీ కోరారు. అనంతరం పలు సాంస్కృతిక పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా బహుమ తులను ప్రధానం చేశారు. ఈ ఆత్మీయ సమావేశ వనసమారాదనలో శాసనసభ్యులు వనమాడి కొండబాబు, వరుపుల సత్యప్రభ, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, మాజీ ఎమ్మెల్యేలు వర్మ, పిల్లి అనంతలక్ష్మి, రాష్ట్ర పౌరసరఫరాల కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, కూటమి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖరం, వేలాది మంది సమారాధనలో పాల్గొన్నారు.

# ఇరిగేషన్ డిపార్ట్మెంట్ డైరెక్టర్గా ఎస్వీఆర్



**అంబాజీపేట, నవంబర్ 10, ( ప్రభాతవార్త ) :** రాష్ట్ర ఇరిగేషన్ డిపార్ట్మెంట్ డైరెక్టర్గా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావు (ఎస్వీఆర్) నియమితులయ్యారు.ఈ మేరకు అధికారికంగా జనసేనాని,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వెల్లడించినట్లు తెలిపారు. మండలంలోని మాచవరం గ్రామానికి చెందిన శిరిగినీడి వెంకటేశ్వరరావు జనసేన పార్టీ ఆవిర్భావ నుండి పార్టీ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు. పి.గన్నవరం నియోజకవర్గంలో జనసేన పార్టీ నిర్మాణంలోనూ,స్థానిక సంస్థలు, సాధారణ ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపులో తన వంతు పాత్ర పోషించి, జనసేనాని పవన్ కళ్యాణ్ దృష్టిని ఆకర్షించారు. జనసేన పార్టీకి అందిస్తున్న సేవలను గుర్తించిన పవన్ కళ్యాణ్ వెంకటేశ్వరరావుకు సముచిత స్థానం కల్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లా డుతూ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ డైరెక్ట్ గా నియమించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లతో పాటు రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కందులు దుర్గేష్, పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, నియోజవర్గ కూటమి శ్రేణులకు కృతజ్ఞ తలు తెలిపారు. ఇరిగేషన్ డైరెక్టర్గా నియమి తులైన వెంకటేశ్వరరావుకు నియోజవర్గ జనసేన,టిడిపి, బిజెపి శ్రేణులు అభినందనలు తెలిపారు.

# ఉల్లాసంగా బీసీ ఉద్యోగుల కార్తీక సమారాధన



**అమలాపురం, నవంబరు 10, ( ప్రభాతవార్త ) :** జిల్లా బిసి, ఓబిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన కొంకాపల్లి శ్రీ సత్తమ్మ అమ్మవారి ఆలయ సన్నిధిలో ఆదివారం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణరావు మాట్లాడు తూ అణగారిన వర్గాలకు పెన్నిధి గా పేరు గడించిన దివంగత జ్యోతి రావు పూలే,సావిత్రిబాయి పూలే ఆశయాలకు అనుగుణంగా బిసి యువకులు ఉద్యోగులు నడుచు కోవాలని అన్నారు .ఈ కార్యక్రమంలో అమలాపురం శాసనసభ్యులు అయితా బత్తుల ఆనంద రావు మరో అతిథిగా విచ్చేసారు. బీసి ఉద్యోగ సంఘ ప్రతి నిధులు బొక్కా వీర వెంకట వెంకటేశ్వర రావు,గుబ్బల మురళీకృష్ణ,కర్రీ ధర్మరాజు, పావులూరి గోపాలం, సరిదె సత్య పల్లంరాజు, కడలి కాశి విశ్వేశ్వర రావు,ఎస్ రాజే శ్వరి, రెడ్డి శిరీష,కరాడి వెంకట నరసింహా రాజు,చొల్లంగి సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో జోరుగా టీడీపీ సభ్యత్వ నమోదు

**కె గంగవరం నవంబర్ 10 ( ప్రభాతవార్త ) :** యండగండి గ్రామంలో ఆదివారం టీడీపీ సభ్యత్వ నమోదును పార్టీ నాయకులు చుండ్రు వీర వెంకట సత్య సుబ్బారావు చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించారు.యండగండి చౌదరి మాట్లాడుతూ టీడీపీ సభ్యత్వం ఉన్న వారికి పార్టీ రూ. 5లక్షల ప్రమాదబీమాతోపాటు ఆ కుటుంబానికి విద్య,వైద్యం ,ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు.కనుక ప్రతి కార్యకర్త సభ్యత్వం పొందాలని సూచించారు.అనంతరం పలువురి చేత సభ్యత్వ నమోదు చేయించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సలాది రమేష్,మారిన శ్రీధర్,ఐటీడీపీ అల్లూరి విజయ్,టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## చెముడులంకలో వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ



**కోనసీమ బ్యూరో, నవంబర్ 10 ( ప్రభాతవార్త ) :** అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చెముడులంకలో అయ్యప్ప స్వామి పడిపూజ ఘనంగా జరిగింది. ఆ గ్రామ ధనలక్ష్మి అమ్మవారి ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ మున్నంగి ప్రభాకరశర్మ మొదటిసారి శబరిమల యాత్ర చేపడుతున్న సందర్భంగా గణపతి హెూమం, అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమాలను నిర్వహించారు. అరటి డొప్పులు,పువ్వులు, పండ్లతో అద్భుతంగా నెమలి ఆకారంలో వేదికను ముస్తాబు చేసి అందులో వినాయకుడు, అయ్యప్ప స్వామి,కుమారస్వామి వారి చిత్రపటాలను ఏర్పాటు చేసి గారపాటి శివన్నారాయణ స్వామి ఆధ్వర్యంలో పడిపూజను నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప అనే శరణఘోషలతో మారుమ్రోగింది.మణికంఠ శర్మ మంత్రోచ్ఛారణలతో కలశ పూజలు జరిపారు.ఈ సందర్భంగా పలువురు స్వాముల భజన పాటలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పలు పీఠాలకు చెందిన గురు స్వాములు చెల్లుబోయిన సత్యనారాయణ గురు స్వామి, కూసు శ్రీనివాస్ గురు స్వామి లతో పాటు దీక్ష చేపట్టిన అయ్యప్ప స్వాములు, శివ దీక్ష చేపట్టిన వారు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు కలవచర్ల విద్యార్థులు ఎంపిక



**కోనసీమ బ్యూరో, నవంబర్ 10 ( ప్రభాతవార్త ) :** ఈనెల 24వ తేదీన రామచంద్రపురంలో జరగనున్న రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు మదర్ తెరెసా స్పోర్ట్స్ అండ్ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ విద్యార్థులును ఎంపికైనట్లు గ్రాండ్ మాస్టర్ టి అబ్బులు తెలిపారు. ఫైటర్స్ వివరాలు బ్రౌన్ బెల్ట్ విభాగంలో బుంగ అశ్విన్, ఖండవిల్లి మహిమాకర్, బ్లూ బెల్ట్ విభాగంలో గెద్దాడ జాయ్ కిరణ్, జి షణ్ముఖ, గ్రీన్ బెల్ట్ విభాగంలో కట్టా అనుశ్రీ కార్తికేయ, వడ్డి గిరిజ, ఎల్లో బెల్ట్ విభాగంలో వడ్డీ కార్తికేయ, గెద్దాడ హర్షినిలు ఎంపికైనట్లు ఆయన తెలిపారు .ఎంపికైన విద్యార్థులు సీనియర్ మాస్టర్స్ లంకే వెంకటరెడ్డి, నార్గాని చంద్ర కుమార్, టి వెంకటలక్ష్మి, కోచస్ టీ ఎల్ సందీప్ కిరణ్, మెరిపే సత్య కాంత్. తదితరులు అభినందించారు.

## అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ గా అల్లాడ స్వామి నాయుడు



**కోనసీమ బ్యూరో, నంబర్ 10, ( ప్రభాతవార్త ) :** అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ గా అల్లాడ స్వామి నాయుడును నియమించినట్లు ఆయన శనివారం విలేఖలకు తెలియజేశారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు తదితరులు స్వామినాయుడును అభినందించారు.

# అమరావతి పర్యాటక రంగానికి సీప్లేన్ ఒక మణిహారం : ఎంపి కేశినేని శివనాథ్

**విజయవాడ , నంబర్ 10, ( ప్రభాతవార్త ) :** అధికారంలోకి వచ్చిన నాలుగైదు నెలల్లోనే రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతో పాటు వరల్డ్ రికార్స్ సృష్టించి రాష్ట్రానికి గిన్నిస్ బుక్ లో చోటు దక్కే విధంగా కృషి చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు సొంతం. సీఎం చంద్రబాబు విజనరీలో భాగంగా అమరావతి రాజధాని ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ప్రారంభించిన సీ ప్లేన్ విజయవాడకి ఒక మణిహారం అని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. పున్నమి ఘాట్ వద్ద కృష్ణానదీ తీరాన విజయవాడ – శ్రీశైలం మధ్య సీ ప్లేన్ ప్రారంభోత్సవ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. కేంద్ర పౌరవిమానాయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు సహకారంతో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగటం ఎంతో ఆనందంగా వుందన్నారు. కేంద్రం సహకారంతో మరెన్నో కార్యక్రమాలు రాష్ట్రంలో అమలు కానున్నాయన్నారు.విజయవాడ కృష్ణా నదీ తీరాన సీ ప్లేన్ ప్రారంభించటం విజయవాడ , అమరావతి ప్రాంత ప్రజలకు గర్వకారణమని తెలిపారు.

# అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ స్వామినాయుడును అభినందించిన ఎమ్మెల్యే

**కోనసీమ బ్యూరో, నవంబర్ 10 ( ప్రభాతవార్త ) :** అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ అల్లాడ స్వామి నాయుడును మెట్ల రమణబాబు స్వగృహం వద్ద ఆదివారం అభినందించిన ఎమ్మెల్యే అయితాబత్తుల అనందరావు, మెట్ల రమణబాబు, కూటమి శ్రేణులు ఘనంగా సత్కరించి అభినందించారు.



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,"Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

